# GENIUS HIGH SCHOOL
# FORMATIVE ASSESMENT -I [2021-2022]

SUB: TELUGU

CLASS : IX                                                                 TOTAL MARKS : 40

---

**విభాగం - ఎ Section -A**

**1. ఈ క్రింది గద్యంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.**          **5 x 1 = 5**

తెలంగాణా ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యామాలు రైతాంగ పోరాటాలు, సామాజిక, ఆర్థిక అణచివేతలు ఇక్కడి సాహితీవేత్తల రచనల మీద తీవ్ర ప్రభావం చూపాయి. ఇలాంటి నేపథ్యం నుండి కవిగా ఎదిగి, కథా రచయితగా ప్రసిద్ధి చెందినవారే బోయ జంగయ్య. అంబేద్కర్ లాగే బాల్యంలో తరగతి బయట ఉండి చదువుకున్నారు జంగయ్య. ఆయన రచనల్లో ఆవేదన, కసి, ఆవేశం కనిపిస్తుంటాయి. చీకటి చరిత్రలోపడి కనిపించని ఎందరో జంగయ్య సాహిత్యంలో పాత్రలుగా మనకు కనపడతారు. అందుకే జంగయ్యను 'తెలంగాణా రావిశాస్త్రి' అని పురాణం సుబ్రహ్మణ్య శర్మ పిలుచుకునేవారు. 1975 లో జంగయ్య రాసిన 'అమ్మా కుంటోన్ని' అనే కవిత సంచలనం సృష్టించింది. 'అరటి ఆవేదన' లో అరటి చెట్టును ఓ మనిషిగా తల్లిగా భావించి దాని ఆత్మ ఘోషను ప్రతీకాత్మకంగా చెప్పారు. తన కథల్లో నవలల్లో తెలంగాణా భాషను పాత్రలకు మాత్రమే వాడి వాటిని ఉదాత్తంగా మలిచారు. వందలాది కథలు, మూడు నవలలు రాసారు. వారి నవలల్లో పాఠకాదరణ పొందిన 'జాతర' అనే నవలను 1995 లో మైసూరు విశ్వవిద్యాలయం తమ బీఈడి విద్యార్థులకు ఉపవాచకంగా ప్రవేశపెట్టింది. 'ఎచ్చరిక' కథా సంపుటానికి శ్రీ శ్రీ స్మారక స్వర్ణ పతకం లభించింది. తెలుగు విశ్వవిద్యాలయం 2003 లో గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. ఎలాంటి ముద్ర లేకుండా స్వతంత్రంగా, స్వేచ్ఛగా రచనలు చేసి నిలిచిన రచయిత అతడు. 2016 మే 7 న నిష్క్రమించిన జంగయ్య జీవితం మీద సమగ్ర రచన రావాలి. సాహిత్యంలో ఆయన స్థానం విస్పష్టంగా ఖరారు కావాల్సి ఉంది.

**ప్రశ్నలు**

i. అంబేద్కర్ బాల్యంలో ఎక్కడ ఉండి చదువుకున్నారు.
   అ) ఇంటిలో ఉండి          ఇ) ఊరి బయట ఉండి
   ఆ) తరగతి గది బయట ఉండి          ఈ) గురుకులంలో ఉండి

ii. బోయ జంగయ్య గారి రచనలలో ఎటువంటి భావాలు కనిపిస్తాయి.
   అ) ఆనందం, సంతోషం          ఇ) ఆవేదన, కసి, ఆవేశం
   ఆ) కరుణ, విచారం          ఈ) ఆగ్రహం, కోపం, దయ

iii. పురాణం సుబ్రహ్మణ్య శర్మ జంగయ్య ను ఏమని పిలిచేవారు.
   అ) తెలంగాణ పితామహ          ఇ) తెలంగాణ శ్రీ శ్రీ
   ఆ) తెలంగాణ రామశాస్త్రి          ఈ) తెలంగాణ రావిశాస్త్రి

iv. 'ఎచ్చరిక' కథాసంపుటానికి ఏ పురస్కారం లభించింది.
   అ) శ్రీ శ్రీ స్మారక స్వర్ణ పతకం          ఇ) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు
   ఆ) దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు          ఈ) గృహలక్ష్మి స్వర్ణ పతకం.

v. తన నవలల్లోని పాత్రల్లో జంగయ్య గారు ఏ భాషను వాడేవారు.
   అ) హిందీ భాష          ఇ) తెలంగాణ భాష
   ఆ) రాయలసీమ భాష          ఈ) కోస్తాంధ్ర భాష.

**2. ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.**          **4 x 1 = 4**

i. చంపకమాల గణాలు ఏవి ?
   అ) న, జ, భ, జ, జ, జ, ర          ఆ) స, భ, ర, న, మ, య, వ
   ఇ) మ, స, జ, స, త, త, గ          ఈ) భ, ర, న, భ, భ, ర, వ

ii. మురారీ పదానికి గణాలు గుర్తించండి.
   అ) IUU          ఆ) UUI
   ఇ) III          ఈ) UUU

iii. మగణం యొక్క గణాలను గుర్తించండి.
   అ) UUU          ఆ) IUI
   ఇ) UUI          ఈ) III

iv. చందం పదానికి గణాలు గుర్తించండి.
   అ) II          ఆ) UU
   ఇ) IU          ఈ) UI.

3. **ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.** 3 x 1 = 3

i. త్రికములు అనగా ............
అ) అ, ఇ, ఎ
ఆ) ఆ, ఈ. ఏ
ఇ) ఎ, అ, ఇ
ఈ) ఏ, ఈ, ఆ

ii. ఆచ్ఛికము అనగా ...........
అ) తమిళ పదం
ఆ) ఉర్దూ పదం
ఇ) అచ్చతెలుగు పదం
ఈ) ఏదీకాదు

iii. అవ్విధము ఏ సంధి.
అ) రుగాగమ సంధి
ఆ) పడ్వాది సంధి
ఇ) ఆమ్రేడిత సంధి
ఈ) త్రిక సంధి

4. **దిగువ ఇచ్చిన పదాలకు పర్యాయపదాలను గుర్తించండి .** 3 x 1 = 3

i. కుమారుడు
అ) పుత్రుడు, కొడుకు,
ఆ) నృపాలుడు, రాజు
ఇ) ప్రభువు, ఇంద్రుడు,
ఈ) ఏదీకాదు

ii. పురము
అ) పేరు, నామము,
ఆ) నగరం, పట్టణం
ఇ) ఉత్తరం, నది
ఈ) బొమ్మ, కాగితం.

iii. గడువు
అ) కుంట, చెరువు
ఆ) చాలా, ఎక్కువ
ఇ) సమయం, కాలం,
ఈ) ఏదీకాదు

5. **ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని ఎన్నుకుని రాయండి.** 2 x 1 = 2

i. ధర్మార్జునులు పాఠ్యభాగము ఏ ప్రక్రియ కు చెందినది.
అ) ప్రబంధ ప్రక్రియ
ఆ) వ్యాస ప్రక్రియ
ఇ) పురాణ ప్రక్రియ,
ఈ) జీవిత చరిత్ర ప్రక్రియ

ii. వలసకూలీ పాఠ్య రచయిత ఎవరు.
అ) దాశరథి
ఆ) శ్రీనాథుడు
ఆ) శ్రీశ్రీ
ఈ) డా!! ముకురాల రామారెడ్డి

6. **ఈ క్రింది వాక్యాలను గమనించండి. ఆయా వాక్యాల్లోని ప్రకృతి వికృతుల్ని గుర్తించి రాయండి.** 3 x 1 = 3

i. ఉపాధ్యాయుని గౌరవించాలి. ఒజ్జ చూపిన మార్గంలో నడవాలి.
ii. తెలుగు భాషను కాపాడుతానని బాస చేస్తున్నాడు.
iii. బుద్ధుని యొక్క దమ్మం ఎందరినో ధర్మమార్గంలో నడిపించింది.

**విభాగం - బి Section -B**

7. **ప్రపంచాన్ని వణికిస్తున్న 'కరోనా మహమ్మారి' వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ, కరోనాను ఎదుర్కొని విద్యార్థులు ఏవిధంగా తమ చదువులను కొనసాగించాలనే విషయమై మరియు కరోనా విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుపుతూ మీరు మీ స్నేహితునికి లేఖ రాయండి?.** 5

8. **ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** 5

**ఆ పురమేలు 'మేలు బళి!', యంచుఁ బ్రజల్ జయవెట్టుచుండ నా**
**జ్ఞా పరిపాలన వ్రతుఁడు, శాంతి దయాభరణుండు; సత్య భా**
**షా పరతత్త్వకోవిదుఁడు, సాదు జనాదరణుండు, దాన వి**
**ద్యా పరతంత్ర మానసుఁడు ధర్మతనూజుఁ డుదగ్రతెజుఁడై.**

9. **ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి అరవై పదాలలో సమాధానాలు రాయండి.** 3 x 2 = 6

1. మంచివారిని ఆదరించి పోషించవలసిన ఆవశ్యకతను గురించి రాయండి.
2. ఒకప్పుడు గ్రామాలు స్వయంసమృద్ధిగా ఉండేవి. అలాంటి గ్రామాల నుండి ప్రజలు ఎందుకు వలసలు పోతున్నారు?
3. పాండవుల గుణగణాల గురించి కవి ఏమని వర్ణించాడు? ఎందుకు?
4. డా!! ముకురాల రామారెడ్డి గారి పాట విన్నారు కదా, దీని ఆధారంగా పాలమూరు కూలీ జీవితం ఎట్లా ఉండేదో ఊహించి రాయండి?
5. 'పాండవులు ఉదార స్వభావులు' దీనిని సమర్థిస్తూ రాయండి.

10. **ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి నూరు పదాలలో సమాధానాలు రాయండి.** 4

1. వలసకూలీ గురించి కవి ఆవేదనను మీ సొంత మాటల్లో రాయండి.
2. ధర్మరాజు వ్యక్తిత్వాన్ని గురించి మీ సొంత మాటల్లో రాయండి.